క్లుప్తంగా

గ్రామాల్లో పారిశుధ్య పనులు



డిచ్‌పల్లి: పారిశుధ్య వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం మండలంలోని వివిధ గ్రామాల్లో పంచాయతీ కార్మికులు మురికి కాలువలను శుభ్రం చేశారు. రోడ్లకు ఇరువైపులా చెత్తను తొలగించారు. గ్రామాల్లో పారిశుధ్య పనులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఎంపీవో కిషన్‌రావు పంచాయతీ కార్యదర్శులకు సూచించారు.

కొనసాగుతున్న వీవోఏల సమ్మె



సిరికొండ: తమ సమస్యల పరిష్కారం కోసం వీవోఏలు చేపట్టిన సమ్మె శుక్రవారం 26వ రోజు కొనసాగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. తమ సమస్యలను పరిష్కరించే వరకు సమ్మె కొనసాగిస్తామని తెలిపారు. సంఘం మండలాధ్యక్షుడు మూన్‌సింగ్, కవిత, లలిత, భాగ్యలక్ష్మీ, లత, స్వరూప, సునీత, శ్యామల, రాంచందర్, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

బీసీల సదస్సును జయప్రదం చేయండి



నిజామాబాద్‌నాగారం: బీసీల సమస్యలు, ఐక్యత కోసం ఈనెల 21న నిర్వహించే బీసీల సదస్సును జయప్రదం చేయాలని బీసీ రాజ్యాధికార సమితి జిల్లా అధ్యక్షుడు నాగయ్య తెలిపారు. నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం వారు మాట్లాడారు. జిల్లా కేంద్రంలోని న్యూఅంబేడ్కర్ భవనంలో ఉదయం 10.30 గంటలకు బీసీల సదస్సు నిర్వహిస్తామన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజ్యాధికార నాయకత్వం అధిక సంఖ్యలో ఉన్న బీసీల హక్కు అన్నారు. జిల్లాలోని బీసీలందరు పెద్ద ఎత్తున తరలివచ్చి సదస్సును జయప్రదం చేయాలని తెలిపారు. నాయకులు బాస రాజేశ్వర్, నారాయణ, సత్యనారాయణ, రమేష్‌ముదిరాజ్, బింగి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

జూన్‌లో 'గడపగడపకు బీఎస్పీ'



నిజామాబాద్‌నాగారం: జూన్ రెండో వారం నుంచి 'గడపగడపకు బహుజన్ సమాజ్ పార్టీ' అనే కార్యక్రమాన్ని తీసుకువెళ్లాలని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, అర్బన్ ఇన్‌చార్జి నీరడిలక్ష్మణ్‌కు సూచించారు. నగరానికి విచ్చేసిన ప్రవీణ్ కుమార్‌ను శుక్రవారం నీరడి లక్ష్మణ్ కలిసి, సన్మానించారు. అర్బన్‌లోని డివిజన్ కమిటీలు, సెక్టార్ కమిటీలు, బూత్ కమిటీలు, మహిళా కమిటీలు, కార్మిక విభాగా కమిటీలు, వేయాలని రాష్ట్ర అధ్యక్షుడు ఆయనకు తెలిపారు. నాయకులు అహ్మద్, రాజశేఖర్, విశాల్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల ధర్నా



నిజామాబాద్‌నాగారం: నగరంలోని డీఆర్‌సీ సెంటర్ వద్ద శుక్రవారం కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. జోన్-5లో విధులు నిర్వహిస్తున్న కార్మికులను అసభ్య పదజాలంతో దుర్భాషలాడినందుకు జవాన్ వెంకట్‌స్వామిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ధర్నా నిర్వహిస్తున్న కార్మికులను సానిటరీ ఇన్‌స్పెక్టర్ సైతం హెచ్చరించారు. దీంతో ఈవిషయమై వారు ఎంహెచ్‌వోకు విన్నవించినట్లు తెలిసింది.

పంచాయతీ స్థలాల రక్షణకు చర్యలు చేపట్టండి

డొంకేశ్వర్(ఆర్మూర్): డొంకేశ్వర్ గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న పంచాయతీ స్థలాలు ఆక్రమణకు గురి కాకుండా రక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా పంచాయతీ అధికారి జయసుధ ఆదేశాలిచ్చారు. ఈ మేరకు సర్పంచ్, పంచాయతీ కార్యదర్శికి మెమోను జారీ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా జీపీ స్థలాల ఆక్రమణలు జరిగితే వాటిని తొలగించాలని, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఫిబ్రవరిలో ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ ఆదేశాలు జారీ చేస్తున్నామని డీపీవో పేర్కొన్నారు. పంచాయతీ స్థలాల రక్షణ కోసం ఎంపీవోకు, పోలీసులకు కూడా డీపీవో జారీ చేసిన కాపీ చేరింది.

వీఆర్‌ఏల రెగ్యులరైజ్‌పై హర్షం

- సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే బాజిరెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం
- మంత్రి ప్రశాంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన జిల్లా రెవెన్యూ సంఘ సభ్యులు



మంత్రి ప్రశాంత్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి, కృతజ్ఞతలు తెలుపుతున్న వీఆర్‌ఏలు

సుభాష్‌నగర్: రాష్ట్ర ప్రభుత్వం వీఆర్‌ఏలను క్రమబద్ధీకరించడంతోపాటు, పేస్కేల్ అమలు చేయడంపై వారు హర్షం వ్యక్తం చేశారు. ఈమేరకు జిల్లా రెవెన్యూ ఉద్యోగుల సంఘం, వీఆర్‌ఏ అసోసియేషన్ ప్రతినిధులు శుక్రవారం మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, కృతజ్ఞతలు తెలియజేశారు. ఈసందర్భంగా రెవెన్యూ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రమన్‌రెడ్డి మాట్లాడుతూ.. గ్రామస్థాయిలో ప్రజలకు ఎంతో ఆసరాగా ఉంటూ ప్రభుత్వ పథకాలను ఇంటింటికీ చేర్చడంలో వీఆర్‌ఏలు కీలకపాత్ర పోషిస్తున్నారని, పే స్కేల్ ఇవ్వడం వల్ల 23000 మంది కుటుంబాల్లో వెలుగులు నింపారని, సీఎం కేసీఆర్‌కు వీఆర్‌ఏలు, వారి కుటుంబసభ్యులు ఎప్పటికీ రుణపడి ఉంటారని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ కవిత కూడా వీఆర్‌ఏల సమస్యలు పరిష్కరించడంలో ఎమ్మెల్సీ కవిత కృషి చేశారని తెలిపారు. అసోసియేషన్ ప్రధానకార్యదర్శి ప్రశాంత్‌కుమార్, ప్రతినిధులు వేణుగౌడ్, భూపతి ప్రభు, వీఆర్‌ఏ అసోసియేషన్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

డిచ్‌పల్లి: మండలంలోని వీఆర్‌ఏలు శుక్రవారం తహసీల్ కార్యాలయం వద్ద సీఎం కేసీఆర్, ఆర్టీసీ చైర్మన్, రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. టపాకాయలు కాల్చి, మిఠాయిలు పంచుకుని సంబురాలు జరుపుకున్నారు.

జక్రాన్‌పల్లి: మండల కేంద్రంలో వీఆర్‌ఏలు సీఎం కేసీఆర్, టీఎస్ ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ ప్రవీణ్‌కుమార్, ఆర్ఐ ప్రవీణ్, సర్వేయర్ రత్నాకర్, వీఆర్‌ఏల అసోసియేషన్ మండల అధ్యక్షుడు రొడ్డ సాయన్న తదితరులు పాల్గొన్నారు.



డిచ్‌పల్లిలో సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు క్షీరాభిషేకం చేస్తున్న వీఆర్‌ఏలు



జక్రాన్‌పల్లిలో..

భూకబ్జాదారులపై చర్యలు తీసుకోండి

డిచ్‌పల్లి: మండలంలోని ఘన్‌పూర్ గ్రామ శివారులోగల సర్వేనెంబర్ 349లో భూమిని ముల్లంగి(ఐ) గ్రామానికి చెందిన కొందరు కబ్జా చేయడానికి యత్నిస్తున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని ఘన్‌పూర్ గ్రామాభివృద్ధి కమిటీ (వీడీసీ) సభ్యులు పేర్కొన్నారు. ఈమేరకు శుక్రవారం డిచ్‌పల్లి తహసీల్దార్ శ్రీనివాసరావుకు వారు ఫిర్యాదు చేశారు. తమ తాతల కాలం నుంచి సర్వే నెంబరు 349లో భూమిలో పంటలు సాగు చేస్తున్నామని ముల్లంగి(ఐ) గ్రామస్తులు కొందరు తెలిపారు. శుక్రవారం వారు ఆర్ఐ సంతోష్‌ను కలిశారు. భూమి కబ్జా చేస్తున్నారని తమకు ఫిర్యాదు వచ్చిందని, ఆ స్థలం ప్రభుత్వ భూమిగా రికార్డులో ఉందని ఆర్ఐ తెలిపారు. శనివారం ఆ స్థలంలో సర్వే జరిపి హద్దులు నిర్ణయిస్తామన్నారు. అప్పటి వరకు ఎవరూ ఆ భూమిలో ఎలాంటి పనులు చేపట్టవద్దని, లేదంటే పోలీసు కేసు నమోదు చేయించాల్సి వస్తుందని హెచ్చరించారు.



డిచ్‌పల్లి తహసీల్దార్ శ్రీనివాసరావుకు ఫిర్యాదు చేస్తున్న ఘన్‌పూర్ వీడీసీ సభ్యులు

బీఆర్‌ఎస్ పార్టీకి కార్యకర్తలే పునాదులు

నిజామాబాద్‌నాగారం: బీఆర్‌ఎస్ పార్టీకి కార్యకర్తలు పునాదులు లాంటి వారని, వారికి ఏ ఆపద వచ్చిన ఆదుకుంటానని అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా పేర్కొన్నారు. నగరంలోని అర్బన్ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం పలు బాధిత కుటుంబాలకు పార్టీ బీమా చెక్కులను అందజేశారు. అలాగే నగరంలోని పార్టీ కార్యాలయంలో పలు బాధిత కుటుంబాలకు సీఎం సహాయనిధి చెక్కులను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... నిరుపేదలకు అండగా సీఎం సహాయనిధి ఉందన్నారు. నుడా చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, సుజిత్ సింగ్ ఠాకూర్, సూదం రవి చందర్, రాజు, శివచరణ్ తదితరులు పాల్గొన్నారు.



బీమా చెక్కును అందజేస్తున్న అర్బన్ ఎమ్మెల్యే

సుందరయ్యకు ఘన నివాళి

ఖలీల్‌వాడి: ఉద్యమ నాయకుడు పుచ్చలపల్లి సుందరయ్యకు సీపీఎం నాయకులు ఘన నివాళులు అర్పించారు. సుందరయ్య వర్ధంతి సందర్భంగా శుక్రవారం నగరంలోని సీపీఎం పార్టీ కార్యాలయంలో వర్ధంతి సభ నిర్వహించారు. ఈసందర్భంగా పార్టీ నాయకులు సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు మాట్లాడుతూ.. ప్రజా సమస్యలపైన పోరాటమే కాకుండా ప్రజలకు కావలసిన సేవా కార్యక్రమాలను కూడా నిర్వహించిన గొప్ప నాయకులు సుందరయ్య అని కొనియాడారు. నాయకులు పెద్ది వెంకట్‌రాములు, నూర్జహాన్, గోవర్ధన్, సుజాత, అనిల్, నర్సయ్య, దీపిక, గణేష్ పాల్గొన్నారు.



నివాళులు అర్పిస్తున్న సీపీఎం నాయకులు

మైనారిటీల అభ్యున్నతికి కృషి

నిజామాబాద్‌అర్బన్: సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడి ఉన్న మైనారిటీల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మహమ్మద్ ఇంతియాజ్ ఇసాక్ అన్నారు. జిల్లా కేంద్రంలోని బైతుల్ మాల్ ఎడ్యుకేషన్ సొసైటీ కార్యాలయంలో శుక్రవారం నైపుణ్యాభివృద్ధి (స్కిల్ డెవలప్మెంట్) శిక్షణ కార్యక్రమాన్ని ఆయన అర్బన్ ఎమ్మెల్యే గణేశ్ గుప్తాతో కలిసి ప్రారంభించారు. బోధన్ రోడ్‌లో గల లింక్ కంప్యూటర్ సెంటర్లో ప్రత్యేకంగా నెలకొల్పిన కోర్సులను ప్రారంభించారు. అంతకుముందు మైనారిటీ కమిషన్ చైర్మన్ తారిఖ్ అన్సారీని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, నిజామాబాద్ ఆర్డీవో రవి, మైనారిటీ సంక్షేమ శాఖ ఇంచార్జి అధికారి రమేష్, నిజామాబాద్ ఏసీపీ కిరణ్ కుమార్ తదితరులు పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు. డిప్యూటీ మేయర్ ఇద్రీస్, కార్పొరేటర్లు షకీల్, ఖుద్దూస్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

ఆర్థికసాయం అందజేత



ఇందల్వాయి: మండలంలోని గంగారాం తండాకి చెందిన యువకుడు షేక్‌నబీ ఇటీవల హత్యకు గురైయ్యాడు. దీంతో బాధిత కుటుంబానికి శుక్రవారం ధర్పల్లి మాజీ ఎంపీపీ, ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఇమ్మడి గోపి రూ.పదివేలు, 50 కిలోల బియ్యాన్ని అందించారు.

విద్యార్థులకు అభినందన

నిజామాబాద్‌అర్బన్: నగరంలోని లిబర్టి లిటిల్ హర్ట్స్ పాఠశాల విద్యార్థులు పలువురు ఇటీవల ఎస్సెస్సీ ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించారు. ఈసందర్భంగా ప్రతిభ చూపిన విద్యార్థులను శుక్రవారం జెడ్పీ చైర్మన్ దాదాన్నగారి విఠల్‌రావు సన్మానించారు.

ఎన్‌ఎంఎంఎస్‌కు ఎంపిక



ఇందల్వాయి: మండలంలోని తిర్మన్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థిని కుమారిశెట్టి స్పందన నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్‌కు ఎంపికైంది. దీంతో శుక్రవారం విద్యార్థినిని హెచ్ఎం శ్రీనివాస్, ఎంపీటీసీ చింతలదాసు అభినందించారు.

సమాచారం..

నేడు నగరంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

నిజామాబాద్‌నాగారం: నగరంలోని పలు ప్రాంతాల్లో నేడు ఉదయం 8 గంటల నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏడీఈ టౌన్1 చంద్రశేఖర్, ఏడీఈ టౌన్2 తోట రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. పవర్ హౌస్, మిర్చి కాంపౌండ్, తిలక్ గార్డెన్, సుభాష్‌నగర్, బోర్గం, అర్సపల్లి , వినాయక్‌నగర్, దుబ్బ, న్యూ హౌసింగ్ బోర్డ్, గూపన్‌పల్లి విద్యుత్ ఉప కేంద్రాల పరిధిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని వినియోగదారులు సహకరించాలన్నారు.

ఆధ్యాత్మికం

నేటి నుంచి ఖానాపూర్‌లో పోచమ్మ విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు

నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ రూరల్ మండలం ఖానాపూర్(ఒకటో డివిజన్) గ్రామంలో నేటి నుంచి పోచమ్మ సహిత బేడిలమ్మ గ్రామ దేవత యంత్ర, విగ్రహ శిఖర ప్రతిష్ఠాపన మహోత్సవాలు నిర్వహించనున్నట్లు వీడీసీ(గ్రామ అభివృద్ధి కమిటీ) సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. 23 వరకు వివిధ పూజ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

కమ్యూనిటి పోలీసింగ్‌పై అవగాహన

నిజామాబాద్ సిటీ: రామకృష్ణ సేవా సమితి నిజామాబాద్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా శుక్రవారం నిజామాబాద్ రూరల్ పోలీస్‌స్టేషన్‌లో విద్యార్థులకు కమ్యూనిటి పోలీసింగ్ అవగాహన సదస్సు నిర్వహించారు. అగంతకుల వద్ద పదార్థాలను స్వీకరించకపోవటం, వారి ప్రలోభాలకు గురికాకుండా ఉండటం, సెల్‌ఫోన్ వాడకం వల్ల జరిగే పరిణామాలపై అవగాహన కల్పించారు. ఎస్సై లింబాద్రి, పోలీసులు, సమితి అధ్యక్షుడు సాయిప్రసాద్ సభ్యులు పాల్గొన్నారు.

అధిక ఫీజులను నియంత్రించాలి

నిజామాబాద్‌అర్బన్: ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాల్లో అధిక ఫీజులను నియంత్రించాలని, యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం వారు జిల్లా విద్యాశాఖ అధికారి దుర్గాప్రసాద్‌కు ఫిర్యాదు చేశారు. పీడీఎస్‌యూ నాయకులు గణేష్, అనిల్, రఘురాం, లాల్‌సింగ్ ఉన్నారు.

ముగిసిన కంటివెలుగు శిబిరం

డిచ్‌పల్లి: మండలంలోని సుద్దులం గ్రామంలో కంటివెలుగు శిబిరం శుక్రవారం ముగిసినట్లు సర్పంచ్ సీహెచ్‌వెంకటేష్ తెలిపారు. పది రోజుల పాటు కొనసాగిన ఈ శిబిరంలో గ్రామంలోని 1430 మందికి కంటి వైద్యపరీక్షలు నిర్వహించారని తెలిపారు. వైద్యసిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

కడ్తా పేరుతో రైతులను దోచుకుంటున్నారు



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

ఖలీల్‌వాడి: రైస్‌మిల్లర్లు కడ్తా పేరుతో రైతులను దోచుకుంటున్నారని జిల్లా కిసాన్ సెల్ ఇన్‌చార్జి ఆదిరెడ్డి అన్నారు. నగరంలోని కాంగ్రెస్ భవన్‌లో శుక్రవారం జిల్లా కిసాన్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ముప్ప గంగారెడ్డి అధ్యక్షతన కిసాన్ కాంగ్రెస్ సమావేశం నిర్వహించారు. అనంతరం ఆదిరెడ్డి విలేకరులతో మాట్లాడారు. అకాల వర్షాలతో రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. తడిసిన ధాన్యాన్ని రైస్ మిల్లర్లు తీసుకోవడం లేదన్నారు. కడ్తా పేరుతో ఐదు నుంచి 10 కిలోల చొప్పున తీసుకుంటున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రైతులకు ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామన్నారు.సమావేశానికి హాజరుకాని కిసాన్ కాంగ్రెస్ నాయకులపై చర్యలు తీసుకుంటామని ఆదిరెడ్డి చెప్పారు. డీసీసీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి, గడుగు గంగాధర్, మహిపాల్, రాజేందర్ రెడ్డి, ప్రవీణ్, సాయి రెడ్డి, ముత్యంరెడ్డి, మందార్న రవి, గాండ్ల సంతోష్, శంకర్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు వసతులు కరువు

- పని ప్రదేశాల్లో కానరాని టెంట్లు
- అందుబాటులోలేని మెడికల్ కిట్లు



హొన్నాజిపేట్‌లో పనులు చేస్తున్న ఉపాధి కూలీలు

ధర్పల్లి: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీలకు పని ప్రదేశాల్లో సరైన వసతులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కూలీలకు పని చేసే ప్రదేశాల్లో ప్రభుత్వం కల్పించాల్సిన వసతులు ఎక్కడ కానరావడం లేదు. ధర్పల్లి మండలంలో 22 గ్రామాల్లో ప్రతిరోజు 1800నుంచి 2000 మంది ఉపాధి హామీ పనికి వెళ్తున్నారు. వేసవి కావడంతో ఉదయం ఏడు గంటల నుంచే ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటుంది. తీవ్రమైన ఎండలలో పనులు చేపట్టాలంటే కూలీలు ఇబ్బందులు పడుతున్నారు. ఎండల నుంచి కాసేపు ఉపశమనం పొందేందుకు కూలీలు నీడన కూర్చునేందుకు పని చేసిన ప్రదేశాల్లో టెంట్లు, గుడారాలు ఏర్పాటు చేయాలి. కానీ వీటి జాడ ఎక్కడ కనబడడం లేదు. దీంతో కూలీలు ఎర్రటి ఎండలోనే పనులను చేయాల్సిన పరిస్థితి నెలకొంది. కాసేపు ఎండల నుంచి ఉపశమనం కోసం, భోజనాలు చేసేందుకు సమీపంలో ఎక్కడైనా చెట్లు కనిపిస్తే వెళ్లి కూర్చోవాల్సి వస్తుందని కూలీలు చెబుతున్నారు. తాగు నీటిని సైతం ఇంటి నుంచే కూలీలు తెచ్చుకుంటున్నారు. వీటితోపాటు ఉపాధి హామీ పనులు జరిగే పని ప్రాంతాల్లో కూలీలకు ఏదైనా అపాయం జరిగితే అత్యవసరంగా ప్రథమ చికిత్స అందించేందుకు మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచాలి. కానీ ఇప్పటివరకు మెడికల్ కిట్లు ఎక్కడ కూడా కానరావడం లేదు.

ధర్పల్లి మండలంలో 6431 జాబ్‌కార్డులు..

ధర్పల్లి మండలంలోని 22 గ్రామాల్లో మొత్తం 6431 జాబ్ కార్డులు ఉండగా, 9706 వేల వరకు కూలీలు ఉన్నారు. ప్రస్తుతం ఈ నెలాఖరు వరకు కూలీల సంఖ్య గణనీయంగా పెరిగే అవకాశం ఉందని సంబంధిత అధికారులు చెబుతున్నారు. వేసవిలో చేసేందుకు పనులు లేకపోవడంతో రైతులు, ఇతర వర్గాల వారందరూ ప్రస్తుతం ఉపాధి పనులపై మొగ్గు చూపుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ఉపాధి హామీ కూలీలకు పని ప్రదేశాల్లో అన్ని సదుపాయాలు కల్పించాలని కూలీలు కోరుతున్నారు.

సదుపాయాలు కల్పించాలి..



ఉపాధి కలుగుతుందని పనికి వస్తున్నాం. మండుటెండలో పనులు చేయాలంటేనే ఇబ్బందిగా వుంది. కాసేపు విశ్రాంతి తీసుకునేందుకు నీడ లేదు, భోజనాల సమయంలోను ఇబ్బందులు తప్పడం లేదు. అధికారులు స్పందించి ఉపాధి కూలీలకు పని ప్రదేశాల్లో సదుపాయాలు కల్పించాలి.

–సాయిలు, ఉపాధి కూలీ, హొన్నాజిపేట్

శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



యోగా, ధ్యానం శిక్షణ శిబిరం పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

నిజామాబాద్ సిటీ: యోగా, ధ్యానం శిక్షణ శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఐఎంఏ అధ్యక్షుడు, కార్యదర్శి డాక్టర్ నీలి రామచందర్, డాక్టర్ జలగం తిరుపతిరావులు కోరారు. నగరంలోని ఐఎంఏ హాల్‌లో ఈ నెల 26, 27, 28 తేదీలలో హార్ట్‌ఫుల్‌నెస్ ఇన్‌స్టిట్యూట్, రామచంద్ర మిషన్, కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖలు, ఐఎంఏ నిజామాబాద్‌ల సంయుక్త ఆధ్వర్యంలో శిక్షణ శిబిరాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈమేరకు శుక్రవారం పాలిటెక్నిక్ మైదానంలో శిక్షణ శిబిరం పోస్టర్లను నుడా చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. యోగా, ధ్యానంతో బీపీ, షుగర్, గుండె వ్యాధులు, మానసిక ఒత్తిళ్లు, ఉబకాయం వంటి వ్యాధులు అదుపులో ఉంటాయన్నారు. 26 నుంచి 28 వరకు సాయంత్రం 5.30 గంటల నుంచి 7.30 గంటల వరకు కొనసాగుతాయని తెలిపారు. వైద్యులు ఆకుల విశాల్, వినోద్ కుమార్ గుప్తా, రాజేంద్ర ప్రసాద్, అంకం గణేశ్ ఉన్నారు.

నియామకం



నిజామాబాద్‌నాగారం: ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడిగా నగరానికి చెందిన మెతుకు శివకుమార్ శుక్రవారం నియమితులయ్యారు. ఈమేరకు రాష్ట్ర అధ్యక్షుడు, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ ఆయనకు నియామకపత్రం అందించారు.

చలివేంద్రం ప్రారంభం



ఖలీల్‌వాడి: జిల్లా కేంద్రంలోని రైల్వేస్టేషన్‌లో ఆవరణలో శుక్రవారం మార్వాడీ యువ మంచ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రంను ఆర్‌పీఎఫ్ సీఐ సుబ్బారెడ్డి ప్రారంభించారు. మార్వాడీ యువ మంచ్ సభ్యులను అభినందించారు. ఆర్‌పీఎఫ్ ఎస్సై ప్రత్యూష, యువమంచ్ సభ్యులు ఉన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	62,100	వెండి (కిలో)	75,500
22 క్యారెట్స్	57,257		

– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	6	12	క్యాప్సికం	30	50
బెండకాయ	20	40	గాజరుగడ్డ	25	40
బీరకాయ	35	50	పచ్చిమిర్చి	35	50
దొండకాయ	20	40	దోసకాయ	15	30
బీర్నిసుకాయ	70	90	ఆలుగడ్డ	15	30
కాకరకాయ	30	50	గోబిగడ్డ	10	20
వంకాయ	50	70	గోబిపువ్వు	20	40
పాలకూర	40	60	బీట్‌రూట్	20	40
మెంతికూర	40	60	గోరు చిక్కుడు	40	60
కొత్తిమీర	40	60	చిక్కుడుకాయ	40	60
పుదీనా	30	50			

– ఇందూరు

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సడ్	220
		లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	750

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

- స్క్రీన్-1- బిచ్చగాడు-2- 10.30,4.30,10.20; అన్నీ మంచి శకునములే- 1.30,7.25
- స్క్రీన్-2- అన్నీ మంచి శకునములే - 10.40,10.40; కస్టడీ -1.35,4.40; బిచ్చగాడు-2- 7.40
- స్క్రీన్-3 - ఫాస్ట్ ఎక్స్(ఇంగ్లీష్)3డీ-10.25 7.20,10.20; కేరళ స్టోరీ(తెలుగు)-1.30; ఫాస్ట్ ఎక్స్(తెలుగు)3డీ-4.20

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

- స్క్రీన్-1- ఫాస్ట్ ఎక్స్(ఇంగ్లీష్) 3డీ -10.30 1.30,4.30,7.30,10.30
- స్క్రీన్-2- ఫాస్ట్ఎక్స్(తెలుగు)-9.30, 12.30,6.45; 3డీ-గార్డియన్స్ ఆఫ్(ఇంగ్లీష్) -3.30; ది కేరళ స్టోరీ(హిందీ)-9.45
- స్క్రీన్-3- ది కేరళ స్టోరీ(తెలుగు)- 10.20,7.10; ది కేరళ స్టోరీ(హిందీ)-1.00; బిచ్చగాడు-2 -4.00,10.15
- స్క్రీన్-4- కస్టడీ -12.25,6.50; అన్నీ మంచి శకునములే -3.35, 10.00

దేవి	బిచ్చగాడు-2
నటరాజ్	ఫాస్ట్ ఎక్స్(తెలుగు)
లలితామహల్	అన్నీ మంచి శకునములే
విజయ్	విరూపాక్ష

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
99122 20764
90102 86628 (నిజామాబాద్)
94920 10949 (బోధన్, బాన్సువాడ)
95055 08389 (ఆర్మూర్)
Office mail : nzbadvt@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
యం. మధుసూదన్ (ACO) : 9951027699
నిజామాబాద్ అర్బన్ & రూరల్ రాంబాబ్ : 7997958181
ఆర్మూర్ ఎ. శివ : 9848956776
బోధన్ వి. మల్లికార్జున (ACM) : 70955 23222
టోల్ ఫ్రీ నెం. 1800 425 9899

క్లుప్తంగా

కర్ణాటక సీఎంను కలిసిన కాంగ్రెస్ యూకే సెల్ సభ్యుడు



ఖలీల్‌వాడి: కర్ణాటక సీఎంగా ప్రమాణస్వీకారం చేసిన సిద్దరామయ్యను శనివారం కాంగ్రెస్ లండన్ సెల్ కాంగ్రెస్ సభ్యులు సుధాకర్ గౌడ్ శనివారం కలిసి ప్రత్యేకంగా అభినందించారు. యూకే కాంగ్రెస్ తరపున కర్ణాటక ప్రభుత్వానికి శుభాకంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీని గెలిపించిన కర్ణాటక ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

పలువురికి దళితరత్న అవార్డు



నిజామాబాద్‌నాగారం: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 132వ జయంతి ఉత్సవాల సందర్భంగా దళితుల సంక్షేమానికి పాటుపడిన ఉమ్మడి జిల్లాలోని పలువురు దళిత నేతలకు మంత్రి కొప్పుల ఈశ్వర్ చేతుల మీదుగా దళితరత్న అవార్డులను హైదరాబాద్‌లో శనివారం అందజేశారు. రాష్ట్ర మాల మహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడ్ల నాగరాజ్, జిల్లా అధ్యక్షులు ఆనంపల్లి ఎల్లయ్య ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లాలోని పలువురికి దళితరత్న అవార్డులు అందజేశారు. ఇదే స్ఫూర్తితో దళితుల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. దళిత రత్న అవార్డులు మిర్జాపూర్ సాయిలు, రవీంద్రబాబు, బత్తుల కిష్టయ్య, బట్టి గంగాధర్, డాక్టర్ సమ్మయ్యలకు ప్రదానం చేశారు.

నూతన కార్యవర్గానికి ఆత్మీయ సన్మానం



నిజామాబాద్‌నాగారం: నిజామాబాద్ పట్టణ ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గాన్ని, అనుబంధ సంఘాల సభ్యులను శనివారం రాత్రి నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే గణేష్‌గుప్తా సన్మానించారు. కార్యక్రమంలో అడ్‌హక్ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్ గుప్తా, పట్టణ సంఘం అధ్యక్షులు కొండ వీర శేఖర్ గుప్తా, కన్యకా పరమేశ్వరి ఆలయం అధ్యక్షులు శ్రీనివాస్, మానిక్ భవన్ పాఠశాల అధ్యక్షుడు శ్రీనివాస్ గుప్తా, వైశ్య భవన్ అధ్యక్షుడు ధర్మేందర్ గుప్తా, నగరేశ్వర ఆలయం అధ్యక్షుడు విశ్వనాథం గుప్తా, యువజన సంఘం అధ్యక్షుడు ఇల్లేందుల ప్రభాకర్ గుప్తా, మహిళ విభాగం నేత దొంతుల ధనలక్ష్మీ, గ్రాడ్యుయేషన్ కమిటీ అధ్యక్షుడు నవీన్ గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న పారిశుధ్య పనులు



డిచ్‌పల్లి: మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రత్యేక పారిశుధ్య పనులు శనివారం కొనసాగాయి. నడిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో డిచ్‌పల్లి-నిజామాబాద్ ప్రధాన రహదారికి ఇరువైపులా పెరిగిన గడ్డి, చెత్తను ఉపాధి కూలీలతో శుభ్రం చేయించారు. ఆయా గ్రామాల్లో పంచాయతీ కార్మికులు మురికికాలువలు శుభ్రం చేయడంతో పాటు రోడ్లపై ఉన్న గుంతలలో మట్టిని నింపి సరి చేశారు. ఎండిపోయిన హరితహారం మొక్కలను తొలగించి కొత్తవి నాటారు. తాగునీటి ట్యాంకులను శుభ్రంగా కడిగి క్లోరినేషన్ చేశారు. నడిపల్లి పరిధిలో నిర్వహించిన పారిశుధ్య పనులను ఎంపీవో నిట్టు కిషన్‌రావు పర్యవేక్షించారు.

ప్రతి మొక్కను సంరక్షించాలి



ధర్పల్లి: నర్సరీలోని మొక్కలు ఎండిపోకుండా సంరక్షించాలని ఎంపీడీవో లక్ష్మణ్ సిబ్బందికి సూచించారు. రామడుగు, గోవింద్‌పల్లి గ్రామాల్లో నర్సరీలను శనివారం పరిశీలించారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉండడంతో ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం మొక్కలకు నీరు పోయాలని పేర్కొన్నారు. అనంతరం రామడుగులో ఉపాధి హామీ పథకంలో చేపడుతున్న పనులను తనిఖీ చేశారు. కూలీల హాజరు శాతాన్ని మరింత పెంచాలని అధికారులను ఆదేశించారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే కేసులు



మోపాల్‌లో విత్తన దుకాణంలో తనిఖీ చేస్తున్న ఏవో రవీందర్, ఏఎస్సై దయాల్



శ్రీనగర్‌లోని శ్రీహరి విత్తనాల కంపెనీలో తనిఖీలు..

సాక్షి నెట్‌వర్క్ :రైతులకు నకిలీ విత్తనాలు విక్రయిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని సీడ్ వ్యాపారులను వ్యవసాయ అధికారులు హెచ్చరించారు. శనివారం అర్బన్, రూరల్ నియోజకవర్గాల పరిధిలోని విత్తన, ఎరువుల మందుల దుకాణాలను వ్యవసాయ అధికారులు, పోలీసులతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. రైతులు లైసెన్స్ ఉన్న విత్తన డీలర్ల నుంచి మాత్రమే విత్తనాలను కొనుగోలు చేయాలని సూచించారు. అలాగే కొనుగోలు చేసిన తర్వాత తప్పనిసరిగా రసీదు పొందాలన్నారు. ఐఎస్ఐ సర్టిఫై కలిగిన విత్తనాలను రైతులకు విక్రయించాలని, ఇందుకు విరుద్ధంగా ఏ దుకాణదారుడైనా నకిలీ విత్తనాలను విక్రయిస్తే వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.



జక్రాన్‌పల్లిలో.. ఏవో దేవిక, ఎస్సై శ్రీకాంత్



ధర్పల్లిలో ..



ఇందల్వాయిలో.. ఏవో ప్రవీణ్ కుమార్

నిద్రపోతున్న నిఘా

- గ్రామాల్లో జాడ లేని సీసీ కెమెరాలు
- మూడో కన్ను నిర్వహణపై నిర్లక్ష్యపు నీడలు
- దృష్టిసారించలేకపోతున్న పోలీస్‌శాఖ



మోపాల్ ప్రధాన చౌరస్తాలో ఉన్న సీసీ కెమెరాలు

మోపాల్(నిజామాబాద్‌రూరల్): గ్రామీణ ప్రాంతాల్లో నిఘా వైఫల్యం కొట్టొచ్చినట్లు కన్పిస్తోంది. తరచూ ద్విచక్ర వాహనాలతోపాటు పెట్రోల్ చోరీలకు పాల్పడుతున్న ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. వీటితోపాటు అక్కడక్కడ దొంగల ముఠాలు రాత్రివేళల్లో సంచరిస్తున్నాయి. ఇంత జరుగుతున్నా.. గ్రామాల్లో సీసీ కెమెరాల జాడ లేదు. కెమెరాలు ఉన్నా గ్రామాల్లో వాటి నిర్వహణ లేక మూలనపడ్డాయి. కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాంలో భాగంగా గ్రామస్తులకు అవగాహన కల్పించి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించాల్సిన పోలీస్‌శాఖ ఈ అంశంపై దృష్టిసారించలేకపోతోంది. మోపాల్ మండలంలో 21 గ్రామపంచాయతీలు ఉన్నాయి. ఇప్పటివరకు కంజర్, కులాస్‌పూర్, మోపాల్, తాడెం, నర్సింగ్‌పల్లి, బాడ్సి, సింగంపల్లి, మంచిప్ప, తదితర గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. మిగతా గ్రామాల్లో బిగించలేదు. గ్రామపెద్దలు, సర్పంచితో పోలీసులు ఎప్పటికప్పుడు మాట్లాడుతున్నా.. పెద్దగా ప్రయోజనం లేకుండాపోయింది. వ్యాపార సముదాయాల వద్ద కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయలేదు. ఇటీవల కంజర్, ఒడ్డెర కాలనీ, మోపాల్, తదితర గ్రామాల్లో ద్విచక్రవాహనాలు చోరీకి గురయ్యాయి.

మూలనపడ్డ సీసీ కెమెరాలు..

నేరాలు అదుపు చేయడంలో, నేరస్తులను గుర్తించడంలో సీసీ కెమెరాల పాత్ర కీలకం. అందుకోసం పోలీస్‌శాఖ కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తోంది. సీసీ కెమెరాలు ఉన్న గ్రామాల్లో కూడా నిర్వహణ లేక మూలనపడ్డాయి. ముఖ్యంగా బోర్గాం(పి) నుంచి మంచిప్ప, ఆ తర్వాత తండాలకు వెళ్లే ప్రధాన రహదారిపై సీసీ కెమెరాలు లేకపోవడంతో చోరీలు, నేరాలు జరిగినప్పుడు విచారణ చేపట్టే సమయంలో ఎలాంటి ఆధారాలు లభించడంలేదు. నేరాలకు పాల్పడ్డ వ్యక్తులను గుర్తించడానికి వీల్లేకుండా పోతోంది.

దృష్టి కేంద్రీకరిస్తేనే..

కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాంలో భాగంగా పోలీసులు అవగాహన కల్పించడంతోపాటు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి. ప్రజల భద్రతకు అవసరమైన పోలీస్ యంత్రాంగం లేకపోవడంతో సీసీ కెమెరాల ఆవశ్యకత ఎంతగానో ఉంటుంది. పోలీస్‌శాఖ గ్రామస్తులతో చర్చించి, అవగాహన కల్పించి వారి సహకారంతో సీసీ కెమెరాల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలి. ఇదే విషయమై ఎస్సై మహేష్‌ను సంప్రదించగా.. గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు ఎప్పటికప్పుడు గ్రామ పెద్దలతో చర్చిస్తున్నామని, వీలైనంత త్వరలో అన్ని గ్రామాల్లో కెమెరాలు బిగించేలా చర్యలు చేపడతామని తెలిపారు.

యువత గ్రామాభివృద్ధికి సహకరించాలి

- చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి
- జీపీఎల్ ముగింపు కార్యక్రమంలో సీఐ కృష్ణ



విజేతలతో డిచ్‌పల్లి సీఐ కృష్ణ, ఎస్సై గణేశ్

డిచ్‌పల్లి: యువత చెడువ్యసనాలకు దూరంగా ఉంటూ గ్రామాభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని డిచ్‌పల్లి సీఐ కృష్ణ సూచించారు. ఘన్‌పూర్‌లో నెలరోజులుగా జరుగుతున్న ఘన్‌పూర్ ప్రీమియర్ లీగ్(జీపీఎల్) క్రికెట్ పోటీలు శుక్రవారం రాత్రి ముగిశాయి. విజేతలకు బహుమతుల అందజేత కార్యక్రమంలో సీఐ కృష్ణ ముఖ్యఅతిథిగా, ఎస్సై గణేష్ గౌరవ అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. ఈ రోజుల్లో యువత ఏకాస్త సమయం దొరికినా మొబైల్ ఫోన్లో నిమగ్నం అవుతున్నారన్నారు. ప్రస్తుతం వేసవి సెలవుల్లో ఘన్‌పూర్ యువత వినూత్నంగా ఆలోచించి జీపీఎల్ ద్వారా 30 రోజులు గ్రామంలో ఉన్న 150 మంది యువకులను శారీరకంగా, మానసికంగా ఉత్తేజంగా ఉండేలా చేశారని ప్రశంసించారు. శాంతి భద్రతల పరిరక్షణలో యువత ప్రాత కీలకమని ఎస్సై గణేష్ అన్నారు. అనంతరం జీపీఎల్ టోర్నీలో విజేతగా నిలిచిన ఓమ్ జట్టుకు, రన్నరప్‌గా నిలిచిన సాయినాథ్ జట్టు సభ్యులకు మెమెంటోలు అందజేశారు.

విభజన హామీలు అమలు చేయండి



నిజామాబాద్‌నాగారం: ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల విభజన హామీలు వెంటనే అమలు చేయాలని ఆల్ ఇండియా జైహింద్ పార్టీ ప్రతినిధులు దశరథరామి రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడారు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, ఖాజీపేట్ రైలు పట్టాల తయారీ, కాగజ్‌నగర్ పేపర్‌మిల్లు పునరుద్ధరణ, బీబీనగర్ ఎయిమ్స్ ఆసుపత్రి, ఆర్మూర్‌లోని పసుపుబోర్డు, ములుగులోని ట్రైబల్ యూనివర్సిటీ, బోధన్ షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ డిమాండ్‌లను వెంటనే అమలు చేయాలన్నారు. వచ్చేవారంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులతో జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటు చేస్తామని తెలిపారు. కమిటీ ప్రతినిధులు వచ్చే ఎన్నికల్లో 119 నియోజకవర్గాల్లో పోటీ చేస్తారన్నారు. బీఎస్పీ ఉపాధ్యక్షులు గణేష్, సీపీఐఎంఎల్ డివిజన్ కార్యదర్శి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

మెప్మా ఆర్పీ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా స్వర్ణలత



స్వర్ణలతను సన్మానిస్తున్న నాయకులు

నిజామాబాద్‌నాగారం: బీఆర్టీయూ మెప్మా ఆర్పీల రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నిజామాబాద్‌కు చెందిన దొండి స్వర్ణలత ఎన్నికయ్యారు. హైదరాబాద్‌లోని టీఆర్ఎస్‌వీ భవన్‌లో ఇటీవల నిర్వహించిన యూనియన్ సమావేశంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు రూప్‌సింగ్, రాష్ట్ర అధ్యక్షురాలు మానుకోట సునీత, ప్రధాన కార్యదర్శి , కోశాధికారి జహేరాలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా నగరంలోని ఆర్పీ కార్యాలయంలో శనివారం అరుణోదయ రిసోర్స్ పర్సన్స్ ఓబీల ఆధ్వర్యంలో స్వర్ణలతను సన్మానించారు. కార్యక్రమంలో కార్యదర్శి స్వర్ణలత, కోశాధికారి స్వప్న, ఉపాధ్యక్షురాలు మంజుల, సహాయ కార్యదర్శి జ్యోతి, ఆర్పీలు పాల్గొన్నారు.

బేడీలమ్మ విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు



నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ రూరల్ మండలం ఖానాపూర్(ఒకటో డివిజన్)లో శనివారం బేడీలమ్మ విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. గతంలో ఈ ఆలయం గ్రామ పంచాయతీ కార్యాలయం వెనుకాల చిన్న ఆలయంలో కొనసాగుతూ వచ్చింది. ఆలయానికి భక్తుల తాకిడి పెరగటంతో ఆలయాన్ని కూల్చి వేసి గ్రామంలో విరాళాలు సేకరించారు. రైస్‌మిల్లుల యజమానులు, పలువురు దాతలు సహకరించటంతో అక్కడే విశాలంగా రూ.45 లక్షలతో నిర్మించారు. విగ్రహాలను కూడా కొత్తగా తయారు చేయించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు.

తూనికల్లో మోసాలపై జాగ్రత్త!

- అంతర్జాతీయ లీగల్ మెట్రాలజీ దినోత్సవం



మాట్లాడుతున్న వినియోగదారుల సమాచార కేంద్రం చైర్మన్ రాజేశ్వర్

నిజామాబాద్‌నాగారం: జిల్లాలోని వినియోగదారులు తూనికల్లో మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం చైర్మన్ మాయవార్ రాజేశ్వర్ తెలిపారు. శనివారం సుభాష్‌నగర్‌లో అంతర్జాతీయ లీగల్ మెట్రాలజీ దినోత్సవం నిజామాబాద్ లీగల్ మెట్రాలజీ జిల్లా ఇన్‌స్పెక్టర్ సుజాత అలీ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. వినియోగదారులు తూనికల కొలతల్లో మోసాలు జరిగితే వెంటనే గమనించాలన్నారు. ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధర వసూలు చేసినా గడువు ముగిసిన వస్తువులు అమ్మినా సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేయాలన్నారు. లీగల్ మెట్రాలజీ అధికారులు తూనికల కొలతలకు సంబంధించినటువంటి డెమోను ప్రజలకు అర్థమయ్యే విధంగా ప్రదర్శించారు. అనంతరం జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి టి.నాయక్ మాట్లాడుతూ..ప్రజలకు కల్తీ జరిగితే ఏ విధంగా ఫుడ్ సేఫ్టీ మొబైల్ వ్యాన్ ఉపయోగపడుతుందో తెలిపారు. లీగల్ మెట్రాలజీ దినోత్సవం సందర్భంగా అధికారులు సుభాష్‌నగర్ ప్రాంతంలోని పలు దుకాణాల్లో తనిఖీలు చేసి మూడు కేసులు నమోదు చేశారు.

ఆధునిక సదుపాయాలతో వైకుంఠధామాలు



నిజామాబాద్‌నాగారం: ఆధునిక సదుపాయాలతో వైకుంఠధామాలు నిర్మిస్తున్నట్లు నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా తెలిపారు. శనివారం నగరంలోని అర్సపల్లి, దుబ్బ ప్రాంతాల్లో నిర్మిస్తున్న వైకుంఠధామం పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నాణ్యతా ప్రమాణాలతో నిర్మాణం జరుగుతున్నాయని, అర్సపల్లి, దుబ్బలో నిర్మిస్తున్న పనులు తుది దశకు చేరాయన్నారు.

పది రోజుల్లో ఆధారాలు సమర్పించండి



వివాదాస్పద స్థలంలో ఘన్‌పూర్, ముల్లంగి గ్రామస్తులు

డిచ్‌పల్లి: ఘన్‌పూర్ శివారులో గల సర్వే నెంబరు-349 స్థలానికి సంబంధించిన రికార్డులను పది రోజుల్లో సమర్పించాలని డిచ్‌పల్లి ఆర్ఐ సంతోష్ సూచించారు. సర్వే నెంబర్-349లో ఉన్న 8 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని ముల్లంగి(ఐ) గ్రామస్తులు కొందరు కబ్జా చేస్తున్నారని శుక్రవారం ఘన్‌పూర్ వీడీసీ సభ్యులు తహసీల్దార్ శ్రీనివాసరావుకు ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. తహసీల్దార్ ఆదేశాల మేరకు శనివారం సాయంత్రం 4 గంటలకు సర్వేయర్ సతీష్ తో కలిసి ఆర్ఐ సంతోష్ వివాదాస్పద స్థలం వద్దకు చేరుకున్నారు. అప్పటికే అక్కడికి చేరుకున్న ముల్లంగి(ఐ) గ్రామస్తులు మాట్లాడుతూ.. తమ తాతల కాలం నాడే ప్రభుత్వం ఈ స్థలాన్ని తమకు సాగు కోసం ఇచ్చిందని తెలిపారు. ఘన్‌పూర్ వీడీసీ సభ్యులు మాత్రం ఈ స్థలం తమ గ్రామానికే చెందుతుందని అధికారులతో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆర్ఐ మాట్లాడుతూ.. ఎవరైతే ఈ భూమి మాదని చెబుతున్నారో వారు పది రోజుల లోపు తగిన ఆధారాలను డిచ్‌పల్లి తహసీల్ కార్యాలయంలో సమర్పించాలని స్పష్టం చేశారు.

వీవోఏల వినూత్న నిరసన



భిక్షాటన చేసి నిరసన తెలుపుతున్న వీవోఏలు

డిచ్‌పల్లి: తమ డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ ఐకేపీ వీవోఏలు చేపట్టిన నిరవధిక సమ్మె శనివారం 26వ రోజుకు చేరుకుంది. డిచ్‌పల్లి మండలంలోని వీవోఏలు భిక్షాటన చేసి ప్రభుత్వానికి తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వీవోఏలను సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని, నెలకు కనీస వేతనం రూ.18వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. మండలంలోని వీవోఏలు సమ్మెలో పాల్గొన్నారు.

బీజేపీ ఓబీసీ మండల కో-ఆర్డినేటర్ల నియామకం



బోధన్: నియోజకవర్గంలో నూతనంగా బీజేపీ అనుబంధ ఓబీసీ మోర్చా మండల కో-ఆర్డినేటర్లను నియమించారు. శనివారం పట్టణ కేంద్రంలోని పార్టీ నియోజకవర్గ నేత మేడపాటి ప్రకాష్ రెడ్డి ఆఫీసులో నియామక పత్రాలను అందజేశారు. ఓబీసీ మోర్చా అసెంబ్లీ కన్వీనర్‌గా శైలేష్ కుమార్ దేశ్‌ముఖ్, బోధన్ మండల కో-ఆర్డినేటర్‌గా కొండలవాడి పోతయ్య, రెంజల్ మండల కో-ఆర్డినేటర్‌గా సగ్గ వెంకటి, నవీపేట మండల కో-ఆర్డినేటర్‌గా మంత్రి రాజేందర్ గౌడ్, ఎడపల్లి మండల కో-ఆర్డినేటర్‌గా వి. రాజేందర్‌గౌడ్, బోధన్ మండల అధ్యక్షుడిగా ఆరే పవన్‌లను నియమించారు. వీరికి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు యామాద్రి భాస్కర్ చేతుల మీదు గా నియామకపత్రాలను అందించారు. పార్టీ నియోజకవర్గ నేత వడ్డీ మోహన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ చారి, నాయకులు నర్సింగ్ ముదిరాజ్, కమలాకర్ రెడ్డిలు పాల్గొన్నారు.

కబ్జాదారులపై చర్యలు తీసుకోండి



వివరాలు వెల్లడిస్తున్న బాధితుడు శివచరణ్, ఇతరులు

నిజామాబాద్‌నాగారం: తనకు సంబంధించిన 6 ఎకరాల భూమిని కబ్జా చేయడానికి కుట్రలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే హరినారాయణ కుమారుడు శివచరణ్ తెలిపారు. శనివారం ప్రెస్‌క్లబ్‌లో నగరంలోని విజయ మున్నూరు కాపు సంఘం ప్రతినిధులతో కలిసి ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడారు. తనకు ధర్పల్లి మండలంలోని సల్లగర్గె గ్రామ శివారులో 6 ఎకరాల భూమి ఉందన్నారు. ఈ భూములను తన ప్రమేయం లేకుండా మైలారం గ్రామ సర్పంచ్ కర్రోల్ల రమేష్, వారి అనుచరులు అవినాష్, లలిత, మోహన్, అపర్ణలు భూమిలోకి దౌర్జన్యంగా రావడమే కాకుండా, కబ్జా చేయాలని ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. పలుమార్లు వారు తనపై దాడులు కూడా చేసినట్లు తెలిపారు. ఈ విషయంలో పోలీసులకు ఫిర్యాదు కూడా చేశానని వెల్లడించారు. తన భూమిని వారు అమ్మినట్లు తప్పుడు పత్రాలను తయారు చేసుకోవడమే కాకుండా, వారి పేరుమీద పేరు మార్పిడి చేసుకొనే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. వారు చెప్పినట్లు వినాలని లేదంటే అంతు చూస్తానని బెదిరిస్తున్నారని ఆరోపించారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్, ఆర్డీవో, ధర్పల్లి తహసీల్దార్, పోలీసులకు రాత పూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. పోరాడదామంటే ఆరోగ్యం సహకరించడం లేదని, ఈ విషయంలో అధికారులు తనకు న్యాయం చేయాలని కోరారు.

డబ్బులు వెంటనే విడుదల చేయాలి

జక్రాన్‌పల్లి: ఇంటర్ స్పాట్ వాల్యూయేషన్ పేమెంట్ డబ్బులు వెంటనే విడుదల చేయాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాసు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం జక్రాన్‌పల్లిలో ఆయన మాట్లాడుతూ.. 2023 ఏప్రిల్ 21 వరకు స్పాట్ వాల్యూయేషన్ ముగిసినప్పటికి ఇప్పటి వరకు పేమెంట్ ఇవ్వకపోవడం సరైంది కాదని అన్నారు. కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ లెక్చరర్లను వెంటనే క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	62,700	వెండి (కిలో)	77,000
22 క్యారెట్స్	57,812	- నిజామాబాద్ బిజినెస్	


కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	6	12	క్యాప్సికం	30	50
బెండకాయ	20	40	గాజరుగడ్డ	25	40
బీరకాయ	35	50	పచ్చిమిర్చి	35	50
దొండకాయ	20	40	దోసకాయ	15	30
బీర్నీసుకాయ	70	90	ఆలుగడ్డ	15	30
కాకరకాయ	30	50	గోబిగడ్డ	10	20
వంకాయ	50	70	గోబిపువ్వు	20	40
పాలకూర	40	60	బీట్‌రూట్	20	40
మెంతికూర	40	60	గోరు చిక్కుడు	40	60
కొత్తిమీర	40	60	చిక్కుడుకాయ	40	60
పుదీనా	30	50			- ఇందూరు

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు	డ్రెస్డ్	220
	(కిలోకు)	లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	750

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1- కేరళ స్టోరీ(తెలుగు)-10.40,10.35
బిచ్చగాడు-2-1.25,7.40
అన్నీ మంచి శకునములే-4.30
స్క్రీన్-2- ఫాస్ట్ ఎక్స్-తెలుగు-3డీ-10.50
కస్టడీ -1.35,10.35
సింహాద్రి-4.30
అన్నీ మంచి శకునములే-7.40
స్క్రీన్-3 - కేరళ స్టోరీ(తెలుగు)-1.30
ఫాస్ట్ ఎక్స్(తెలుగు)3డీ-4.20,7.40,10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1- ఫాస్ట్ ఎక్స్(ఇంగ్లీష్) 3డీ -10.30
1.30,4.30,7.30,10.30
స్క్రీన్-2- ఫాస్ట్‌ఎక్స్(తెలుగు)-9.30,
12.30,6.45
3డీ-గార్డియన్స్ ఆఫ్(ఇంగ్లీష్) -3.30
ది కేరళ స్టోరీ(హిందీ)-9.45
స్క్రీన్-3- ది కేరళ స్టోరీ(తెలుగు)- 10.00,7.10
ది కేరళ స్టోరీ(హిందీ)-1.00
బిచ్చగాడు-2 -4.00,10.15
స్క్రీన్-4- కస్టడీ -12.25,6.50
అన్నీ మంచి శకునములే -3.35, 10.00

దేవి	బిచ్చగాడు-2
నటరాజ్	ఫాస్ట్ ఎక్స్(తెలుగు)
లలితామహల్	సింహాద్రి
విజయ్	విరూపాక్ష

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు | వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు | శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
99122 20764
90102 86628 (నిజామాబాద్)
94920 10949 (బోధన్, బాన్సువాడ)
95055 08389 (ఆర్మూర్)
Office mail : nzbadvt@gmail.com

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
యం. మధుసూదన్ (ACO) : 9951027699
నిజామాబాద్ అర్బన్ & రూరల్ రాంబాబు : 7997958181
ఆర్మూర్ ఎ. శివ : 9848956776
బోధన్ వి. మల్లికార్జున (ACM) : 70955 23222
టోల్ ఫ్రీ నెం. 1800 425 9899